విషయము నంబరు:- 14.

హడ్కో వారి ఆర్థిక సహాయముతో మధురవాడ వద్ద చేపట్టిన స్థలముల అభివృద్ధి పథకమునకు, మరియు హడ్కో నుండి ఋణసహాయము పొందుటకు ఆమోదించుట గురించి.

------

ఎజెండానోటు:-

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం హడ్కో హైదరాబాద్ వారి ఋణ సహాయముతో మధురవాడ వద్ద ప్లాట్లు అభివృద్ధి చేయు పథకమును వివిధ వర్గముల సౌకర్యార్థము అనగా అల్పాదాయ, మధ్యాదాయ, మరియు అధికాదాయ వర్గములను ఈ ఉపయోగపడునట్లు పథకమును చేపట్టబడినది. యీ పథకము విశాఖపట్నమునకు 8 కి.మీ. దూరములో జాతీయ రహదారికి ఆనుకొని యున్నది. ఈ పథకము యొక్క వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

| వరుస నం. | పథకము పేరు | పథకము యొక్క విస్తీర్ణము | ప్లాట్లుయొక్క తరగతి | | పథకముయొక్క అంచనా రూ.లక్షలలో | ప్రతిపాదించిన ఋణసహాయం |
|---|---|---|---|---|---|---|
| | | | | | రూ. | రూ.లక్షలలో |
| 1. | మధురవాడ ప్లాట్ల అభివృద్ధి పథకము- I | 41.10 హెక్టార్లు. | ఎల్.ఐ.జి. | 204 | 129.90 | 64.95 లక్షలు. |
| | | | ఎమ్.ఐ.జి. | 177 | | |
| | డిటో II | | హెచ్.ఐ.జి. | 69 | | |
| | | | ఎల్.ఐ.జి. | 386 | 211.79 | 105.89 |
| | | | ఎమ్.ఐ.జి. | 211 | | |
| | | | హెచ్.ఐ.జి. | 120 | | |
| | | | | | 241.69 | 170.84 |

ఎల్.ఐ.జి.కేటగిరి విషయములో 40 శాతం స్థలము మరియు అభివృద్ధి పనులకు గాను రాయితీ కల్పించబడినది. ఈ 40 శాతము రాయితీని మిగతా తరగతిలు అయిన హెచ్.ఐ.జి.మరియు వాణిజ్య స్థలముల మీద సర్దుబాటు చేయబడినది. ఈ 40 శాతం మొత్తం రాయితీని పరిగణలోనికి తీసుకొని ప్రతియూనిటు రేటును రు.9,900/- పరిమితి రేటును మించకుండా హడ్కో వారి నిబంధనల ప్రకారము హెచ్.ఐ.జి.మరియు వాణిజ్య ఏరియాలమీద సర్దుబాటు చేయడ మైనది.

పై పథకము యొక్క ప్రాజెక్టు రిపోర్టులు మరియు ఋణసహాయము పత్రములను తయారుచేసి ప్రాంతీయ అధికారి, హడ్కో, బెంగుళూరు వారికి పంపడ మైనది. పై పథకమును హడ్కో తమ ప్రాంతీయ కార్యాలయ సమావేశము తే 27-6-89 దీన సాంకేతికపరమైన ఆమోదమును తెలిపియున్నారు. మరియు ఆమోదపత్రము అందుకొనవలసి యున్నది.

(.. 2వ పేజీ )

-- 2 --

అరదుచేత పై పథకమును ఆమోదించుటకును, రూ•170•64 లక్షల ఋణసహాయము హడ్కో వారినుండి తీసుకొనుటకును మరియు అల్పాదాయ వర్గములను కేటాయించిన స్థలము మరియు అభివృద్ధి పనులపై 40 శాతము రాయితీ ఆమోదముకొరకు నగరాభివృద్ధి సంస్థ సమావేశముముందు ఉంచడ మైనది.

-----

14. 14 Approved.

6/7/89.